జిల్లా ఓటర్లు 20,22,229

◆ పురుషులు 9,99,357
◆ మహిళలు 10,22,625

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జిల్లా ఓటర్ల జాబితాకు సంబంధించి ఎస్ఎస్ఆర్-2025 తుది జాబితాను కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ విడుదల చేశారు. సోమవారం నాడు శింగనమల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జాబితాను విడుదల చేసి వివరాలను వెల్లడించారు. ఇందులో భాగంగా జిల్లాలో 20,22,229 మంది మొత్తం ఓటర్లు ఉన్నారు. 2,226 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పురుష ఓటర్లు 9,99,357, మహిళా ఓటర్లు 10,22,625, థర్డ్ జెండర్ ఓటర్లు 247 మంది ఉన్నారు.

రాయదుర్గం

రాయదుర్గం నియోజకవర్గంలో 296 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,30,549 మంది పురుష ఓటర్లు, 1,33,528 మంది మహిళా ఓటర్లు, 44 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,64,121 మంది ఓటర్లు ఉన్నారు.

ఉరవకొండ

ఉరవకొండ నియోజకవర్గంలో 260 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,10,832 మంది పురుష ఓటర్లు, 1,14,075 మంది మహిళా ఓటర్లు, 28 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,24,935 మంది ఓటర్లు ఉన్నారు.

గుంతకల్లు

గుంతకల్లు నియోజకవర్గంలో 276 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,33,230 మంది పురుష ఓటర్లు, 1,38,158 మంది మహిళా ఓటర్లు, 74 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,71,462 మంది ఉన్నారు.

తాడిపత్రి

తాడిపత్రి నియోజకవర్గంలో 274 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,23,466 మంది పురుష ఓటర్లు, 1,25,558 మంది మహిళా ఓటర్లు, 26 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,49,050 మంది ఉన్నారు.

శింగనమల

శింగనమల నియోజకవర్గంలో 293 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,23,321 మంది పురుష ఓటర్లు, 1,24,779 మంది మహిళా ఓటర్లు, 29 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,48,129 మంది ఓటర్లు ఉన్నారు.

అనంతపరం అర్బన్

అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 285 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,37,824 మంది పురుష ఓటర్లు, 1,43,741 మంది మహిళా ఓటర్లు, 28 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,81,593 మంది ఓటర్లు ఉన్నారు.

కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 261 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,14,834 మంది పురుష ఓటర్లు, 1,16,976 మంది మహిళా ఓటర్లు, 7 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,31,817 మంది ఉన్నారు.

రాప్తాడు

రాప్తాడు నియోజకవర్గంలో 281 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,25,301 మంది పురుష ఓటర్లు, 1,25,810 మంది మహిళా ఓటర్లు, 11 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,51,122 మంది ఉన్నారు.

అమ్మో..హెచ్‌ఎంపి వైరస్



◆ బెంగళూరులో రెండు కేసులు
◆ ఆందోళన వద్దు.. జాగ్రత్తలు పాటించాలి : డిఎంఅండ్‌హెచ్ఒ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కోవిడ్‌ను పోలిన హెచ్‌ఎంపి వైరస్ వ్యాపిస్తోందన్న గుబులు అందరిలోనూ నెలకొంది. సోమవారం జిల్లా పక్కనున్న కర్నాటక రాజధాని బెంగళూరు నగరంలో రెండు కేసులు నమోదయ్యాయి. ఇది అనంతపురం జిల్లాలో ఉలికిపాటుకు గురిచేసింది. ఎందుకంటే బెంగళూరు నగరం నుంచి జిల్లాకు నిరంతరంగా రాకపోకలుంటాయి. ఇతర దేశాల నుంచి వచ్చే వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటోంది. ఇటువంటి తరుణంలో హెచ్‌ఎంపి వైరస్ వ్యాప్తి కూడా ఉంటుందేమోన్న గుబులు నెలకొంది. అది కూడా కోవిడ్ తరహాలోనే హెచ్‌ఎంపి కూడా వ్యాపిస్తుందని చెబుతుండటంతో అందరిలోనూ భయాలు నెలకొని ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రపజలు కోవిడ్ సమయంలో ఎదుర్కొన్న పరిస్థితులను తలచుకుని గుబులు చెందుతున్నారు.

ఆనాటి చేదు జ్ఞాపకాలు

ఉమ్మడి అనంతపురం జిల్లాలోకి 2020 మార్చి 26వ తేదీన తొలి కోవిడ్ కేసు నమోదయింది. ఆ తరువాత క్రమంగా పెరుగుతూ వచ్చాయి. రెండేళ్లపాటు పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించాయి. దీని నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో కొత్త వైరస్ మరోమారు ఆందోళనకు గురి చేస్తోంది. గతంలో మధ్య వయస్కులే అధికంగా దీని భారినపడిన వారిలోనున్నారు. హెచ్‌ఎంపి వైరస్ చిన్నపిల్లలు, వయసు మీరిన వారిపై ఉంటుందని చెబుతున్నారు. ఇది మరింత ఆందోళన కలిగిస్తోంది. అప్పట్లో జబ్బు వ్యాప్తి కంటే లాక్‌డౌన్ భయాలు మరింత ఎక్కువగానున్నాయి. కోవిడ్ వ్యాప్తిని అరికట్టేందుకని ప్రభుత్వం లాక్‌డౌన్ విధించింది. దీంతో పెద్దఎత్తున వ్యాపారాలు దెబ్బతిన్నాయి. ఇప్పటికీ ఆ గాయాల నుంచి కోలుకోలేకున్నారు. మళ్లీ అటువంటి పరిస్థితులొస్తే ఏమవుతుందోనన్న దిగులు నెలకొంది.

జిల్లాలో హెచ్‌ఎంపివి కేసులు లేవు

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా॥ఈబి.దేవి

జిల్లాలో హెచ్‌ఎంపివి (హ్యూమన్ మెటా న్యూమో వైరస్)కు సంబంధించిన కేసులు లేవని జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా॥ఈబి.దేవి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వైరస్‌పై ప్రజలెవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. న్యూమో విరిలే కుటుంబానికి చెందిన ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుందని తెలిపారు. చిన్నపిల్లలు, వద్దులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. వైరస్ సోకిన వారి దగ్గు, తుమ్ముల వల్ల వెలువడే తుంపర్ల ద్వారా, వారితో సన్నిహితంగా మెలగటం, కరచాలనం, స్పర్శ వంటి చర్యల ద్వారా వైరస్ వ్యాపిస్తుందని ఆమె వివరించారు. వైరస్ సోకిన తరువాత వ్యాధి లక్షణాలు 3 నుంచి 10 రోజుల్లోగా బయట పడతాయన్నారు. హెచ్‌ఎంపివి సోకిన వారికి సాధారణ జలుబు (ఫ్లూ) లాంటి లక్షణాలు ఉంటాయన్నారు. వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి కోవిడ్ సమయంలో పాటించిన తరహాలోనే జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినపుడు, తుమ్మినపుడు, నోటిని, ముక్కుని చేతిరుమాలుతో అడ్డు పెట్టుకోవాలన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాలన్నారు. తగినంత పౌష్టికాహారం, మంచినీరు తీసుకోవాలన్నారు. వైరస్ తీవ్రతకు ఎక్కువగా గురయ్యే చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగిన చికిత్స అందిస్తారని తెలిపారు.

టమోటా రైతులను ఆదుకోండి

కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న రైతుసంఘం నాయకులు, రైతులు

◆ గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
◆ ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ఇవ్వాలి
◆ ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ధర పతనమై పండించిన పంటను అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్న టమోటా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లాలో టమోటా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని టమోటా రైతులు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. టమోటాలను రోడ్డుపై పడేసి తమను ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తరిమెల నాగరాజు, ఆర్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో టమోటా రైతులు తీవ్ర నష్టాల్లో కురుకుపోయారన్నారు. టమోటా ధరలు పూర్తిగా పడిపోవడంతో పెట్టుబడులను మొత్తం నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకపోయారన్నారు. జిల్లాలో సుమారు 23 వేల హెక్టార్లలో టమోటా పంట సాగు చేస్తున్నారన్నారు. పంటను విక్రయించేందుకు ప్రభుత్వ మార్కెట్ సౌకర్యం లేక ప్రయివేటు వ్యాపారులపైనే ఆధార పడాల్సిన పరిస్థితి ఉందన్నారు. మార్కెట్‌కు తీసుకువచ్చిన పంటకు 'నోసేల్' పెట్టడంతో రైతులు దిక్కుతోచక రోడ్డు పక్కన టమోటాలను పారబోస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం టమోటా రైతులను ఆదుకునే చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. ప్రభుత్వమే టమోటా మార్కెట్ ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరతో పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలన్నారు. గిట్టుబాటు ధర లేక నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. మార్కెట్లో 100 కి 10 శాతం కమీషన్ తీసుకోకుండా 4 రూపాయలు మాత్రమే తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకసారి వేలం వేసి ధర నిర్ణయించిన తర్వాత ధర తగ్గించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో టమోటాకు అనుబంధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. టమోటా మార్కెట్లో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు, రైతులు పోతలయ్య, సుబ్బిరెడ్డి, నాగార్జున బి.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో అర్జీలకు పరిష్కారం

◆ సమస్యలున్న మండల కేంద్రాల్లోనూ పిజిఆర్ఎస్ నిర్వహణ ◆ కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-శింగనమల

వివిధ సమస్యలపై మండల కేంద్రాల్లో ప్రజలు అందించే అర్జీలకు పకడ్బందీగా పరిష్కారాలు చూపించాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం శింగనమల తహశీల్దార్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి ప్రజల నుంచి 510 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎక్కువ సమస్యలున్న మండల కేంద్రాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. శింగనమల నియోజకవర్గంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఒ ఎ.మాలోల, డిప్యూటీ కలెక్టర్ శిరీష, ఆర్డీవో కేశవనాయుడు, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, జెడ్పీ సిఇఒ ఆర్.రామచంద్ర రెడ్డి, సిపిఒ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మతో పాటు అన్ని శాఖల జిల్లా, మండల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

వేగవంతంగా భూసేకరణ : కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ : లిజిల్లాలో ఎన్‌హెచ్-544డి, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-544డిడి, ఎన్‌హెచ్-42, ఎన్‌హెచ్-150ఎ జాతీయ రహదారులు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎపిఐఐసి, రైల్వేస్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు సంబంధించి భూసేకరణ, పరిహారం పంపిణీ, పనుల చేపట్టడంపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఎపిఐఐసి పార్క్ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని త్వరితగతిన గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ, డిఆర్ఒ ఎ.మలోల, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సర్వే ఏడీ రూప్ల నాయక్, ఎన్‌హెచ్ఎఐ పీడీ తరుణ్ కుమార్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కూలీలందరికీ ఉపాధి

ఉపాధి హామీ కింద కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి కూలీలందరికీ పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద డ్వామా పీడీ, ఎంపిడిఒలు, ఏపీడీలు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విడపనకల్లు, బికెఎస్, కూడేరు, రాప్తాడు మండలాలు ఉపాధి హామీ పనుల పురోగతిలో వెనుకబడి ఉన్నాయని ఇక్కడ వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ సలీం బాషా, హౌసింగ్ పీడీ శైలజ, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం పాల్గొన్నారు.

19న మోడల్ డీఎస్సీ పరీక్ష

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 19వ తేదీ మోడల్ డీఎస్సీ పరీక్ష నిర్వహిస్తామని ట్రస్ట్ ఛైర్మన్ బద్దే నాయక్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక దొడగట్ట రోడ్డులోని జ్యోతిర్మయి జూనియర్ కళాశాల పరీక్ష నిర్వహిస్తామని, ఈ నెల 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన ఎస్‌జిటి అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. 19వ తేదీ ఉదయం 9:30 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష 10 నుంచి 1 గంట వరకూ ఉంటుందన్నారు. పరీక్ష పూర్తిగా ఆఫ్‌లైన్‌లోనే, ఉంటుంది, 28వ తేదీ పరీక్ష ఫలితాలు వెల్లడవుతాయి. మార్కుల ఆధారంగా మొదటి 50 ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు బహుమతులు ప్రదానం చేస్తామన్నారు. వివరాలకు 94939 76058, 94918 34267, 80080 20250లలో సంప్రదించాలన్నారు.

న్యాయవాది కేసు సిబిఐకి అప్పజెప్పాలి

కళ్యాణదుర్గం రూరల్ : ఇటీవల అనంతపురంలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సీనియర్ న్యాయవాది బివి. శేషాద్రి కేసును సిబిఐకి అప్పగించి పకడ్బందీగా విచారణ చేపట్టాలని సోమవారం కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ర్యాలీ స్థానిక సివిల్ కోర్టు నుంచి టి కూడలి మీదుగా గాంధీచౌక్ చేరుకుని అక్కడ గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నాను.

మామిడి తోట పరిశీలన

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

మామిడి పూత దశలో ఉన్నప్పుడు సస్యరక్షణ చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఉద్యాన శాస్త్రవేత్త(కెవికె) గంగాధర్ సూచించారు. మండలంలోని ఆవులదట్ల గ్రామంలో సోమవారం ఆయన మామిడి తోటను పరిశీలించి తెగుళ్ల నివారణకు మందులను సూచించారు. రాయదుర్గం ఉద్యాన శాఖ అధికారిణి మౌనిక మాట్లాడుతూ ఉద్యాన శాఖ అమలు చేసే పథకాలను ఎస్సీ, ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారి వెంట ఆర్ఎస్‌కె సిబ్బంది, రైతులు ఉన్నారు.

బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న డిఇఒ ఎం.ప్రసాద్ తదితరులు

బాలోత్సవం-5 బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంత బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14, 15, 16వ తేదీల్లో అనంతపురంలో నిర్వహిస్తున్న అనంత బారోత్సవం-5 పిల్లల పండుగ బ్రోచర్లను అనంత బాలోత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు డిఇఒ ఎం.ప్రసాద్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. సోమవారం స్థానిక డిఇఒ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డిఇఒ మాట్లాడుతూ పిల్లల్లో దాగున్న సజనాత్మకతను వెలికి తీయడానికి, పిల్లలకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి అనంత బాలోత్సవం ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. జిల్లాలో ఐదోసారి పిల్లల పండుగ నిర్వహించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు పిల్లల పండుగకు హాజరై తమ సృజనాత్మకత పెంపొందించుకోవాలని సూచించారు. అనంత బాలోత్సవం కమిటీ కార్యనిర్వహక కార్యదర్శి వి.సావిత్రి, కోశాధికారి ఎస్.జిలాన్ మాట్లాడుతూ పిల్లల పండుగ అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ గ్రౌండ్లో మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గొనే విద్యార్థులు తమ పాఠశాలల ద్వారా రిజిస్ట్రేషన్లు చేసుకుని కమిటీకి పంపించాలని కోరారు. మొత్తం 62 ఈవెంట్స్ అకడమిక్, కల్చరల్, జూనియర్స్, సీనియర్స్, విద్యార్థులకు ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో కార్యాలయం ఏడీ ఆదినారాయణ, అనంత బాలోత్సవ కమిటీ నాయకులు ఎల్ఆర్.రమణ, పరమేష్, సురేష్, చంద్రిక, అశ్విని, సిద్ధు, గిరి, భీమేష్, సాయి, అజయ్ పాల్గొన్నారు.

అంగన్వాడీ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న అంగన్‌వాడీ నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

అంగన్వాడీ వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆవిర్భావ దినం సందర్భంగా సోమవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోవిందమ్మ సిఐటియు జెండాను ఆవిష్కరించారు. మల్లికార్జున మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆవిర్భవించి నేటితో 50 ఏళ్లు పూర్త య్యాయన్నారు. ఆవిర్భావం నుంచి నేటి వరకూ అంగన్వాడీ వర్కర్ల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి అనేక సమస్యలను పరిష్కరించుకున్నట్లు గుర్తుచేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు, గ్రాట్యుటీ, కనీస వేతనం రూ. 26వేలు, పెన్షన్ రూ. 10వేలు, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు, తదితర సమస్యలపై భవిష్యత్తులో ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు గోవిందమ్మ, కార్యదర్శి మేరీ, కోశాధికారి రాధమ్మ, సెక్టార్ లీడర్లు మెహ్రూన్, రాధిక, అనురాధ, రూప, ఉలిగమ్మ, రుద్రమ్మ, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీలో ఉన్న సెంట్రల్ స్కూల్‌లో అంగన్వాడీ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి పాతక్క సిఐటియు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది తులసి, లక్ష్మీ, పద్మ, పాల్గొన్నారు.

కురుబ కార్పొరేషన్ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-రాయదుర్గం

కూటమి ప్రభుత్వం కురుబ కార్పొరేషన్‌కు ఛైర్మన్, డైరెక్టర్లను నియమించగా సోమవారం విజయవాడలోని బిసి సంక్షేమ భవనంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రాయ దుర్గం జనసేన ఇన్‌ఛార్జి మంజునాథ్‌గౌడ ఆహ్వానం మేరకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై కురుబ కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. కాలవ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో నమ్మకం ఉంచి ఈ కార్పొరేషన్‌కు ప్రతినిధులుగా నియమించిందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేసి, కార్పొరేషన్ ద్వారా ఆ సామాజిక వర్గ ప్రజల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాయదుర్గం నియోజకవర్గం నుంచి కురుబ కార్పొరేషన్ ఛైర్మన్‌గా మాన్వి దేవేంద్రప్ప, డైరెక్టర్‌గా జనసేన ఇన్‌ఛార్జి మంజునాథ్‌గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం విప్ కాలవ శ్రీనివాసులు, డి.హీరేహాల్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నీలాస్వామి

బహ్మసముద్రం : రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నీలాస్వామి ప్రమాణ స్వీకారం చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది, టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు తెలిపారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అధ్యక్షతన సోమవారం విజయవాడలోని గొల్లపూడి బిసి సంక్షేమ భవన్‌లో నూతన రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నీలాస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు కంబదూరు సురేంద్ర, కోనాపురం మల్లికార్జున, మాజీ ఎంపీపీ వన్నూరు స్వామి, నాయకులు ఓబులేసు, నాగరాజు నీలాస్వామికి శాలువా కప్పి సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలి పారు. కార్యక్రమంలో నాయకులు నాగిరెడ్డి, భైరవానితిప్ప కమిటీ అధ్యక్షుడు కె.మల్లికార్జున, డీలర్ కేశవర్ధన్‌గౌడ్, గొల్ల రాము, చిదానంద, మల్లికార్జున, గొల్ల పరుశురాం, రామకృష్ణ, రామాంజనేయులు, శివానంద, నారాయణ స్వామి, శెట్టూరు కురుబ సంఘం అధ్యక్షుడు నాగరాజు, వేపులపర్తి వెంకటేశులు, ఐటిడిపి ఛాంపియన్ బొజ్జన్నగౌడ, శివలింగమూర్తి, నాగరాజు, వీరేష్, అనిల్, హనుమంతరాయ పాల్గొన్నారు.

కురుబ కార్పొరేషన్ పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

నీలాస్వామిని అభినందిస్తున్న టిడిపి నాయకులు

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ఈ ఏడాది నుంచే 'తల్లికి వందనం' ఇవ్వాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఈ విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం నగరంలోని కలెక్టరేట్ ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ ఎన్నికల ముందు చేపట్టిన యువగళం పాదయాత్రలో ప్రతి విద్యార్థికీ రూ.15వేలు తల్లికి వందనం పేరుతో ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. మూడు రోజుల క్రితం క్యాబినెట్ మీటింగ్‌లో వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేస్తామని చెప్పడం బాధాకరమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి అర్హత కలిగిన ప్రతి విద్యార్థికీ రూ.10వేలు జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో విద్యార్థులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి, జిల్లా సహాయ కార్యదర్శులు రాచేపల్లి సూర్యప్రకాష్, వెంకీ, భీమేష్, వంశీ, జిల్లా నాయకులు సోము, సాయి, విజయ్, అజయ్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి : జెవివి

ప్రజాశక్తి-తాడిపత్రి

కార్యక్రమంలో మాట్లాడుతున్న జెవివి నాయకులు

సమాజంలోని ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక నాయకులు కోరారు. సోమవారం తాడిపత్రి మున్సిపల్ బాలుర పాఠశాలలో జెవివి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఎంబి నటరాజ్ అధ్యక్షతన 'ఆలోచించడం ఎలా' అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జెవివి నాయకులు ఎవి.రమణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూఢ నమ్మకాలను విడిచి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. సమాజంలో నమ్మకాలు, మూఢ నమ్మకాలపై సరిగా ఆలోచించి తేలిన తర్వాతనే నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి జెవివి కన్వీనర్ కె.సేతురామేశ్వర్‌రెడ్డి, నాయకులు వెంకటసుబ్బయ్య, పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్‌రావు, వెంకట శివారెడ్డి, పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

ఐసిడిఎస్ పీడీ వనజాఅక్కమ్మ

ప్రజాశక్తి-గార్లదిన్నె

మాట్లాడుతున్న పీడీ వనజాఅక్కమ్మ

బాల్య వివాహాలు చేయడం వల్ల వచ్చే అనారోగ్యాలపై తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని ఐసిడిఎస్ పీడీ వనజాఅక్కమ్మ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు సేవా కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 'బేటీ బచావో.. బేటీ పడావో' కిషోరి వికాస కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. ప్రతి అంగనవాడీ కేంద్రం పరిధిలో ఉన్న గృహ నివాసులకు బాల్యవివాహాలపై వివరిస్తూ ఉండాలన్నారు. బడి మానేసిన పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడుల్లో చేర్పించేందుకు చర్యలు చేపట్టాన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, సిడిపిఒ ఉమా శంకర్, ఇఒఆర్‌డి దామోదరమ్మ, ఎంపిఇఒ-2 వెంకట రమణానాయక్, సీనియర్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్, ఎపిఎం మల్లికార్జున, సిహెచ్‌ఒ లోకనాథ్, పిహెచ్ఎన్ అరుణ్‌కుమారి, సిఆర్పి వెంకట్రాముడు, సచివాలయ మహిళా పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికల కిషోర వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఐసిడిఎస్ తాడిపత్రి క్లస్టర్ సిడిపిఒ భారతి, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

19న గిరిజన ఆదివాసి సమ్మేళనం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గిరిజన ప్రజా సమాఖ్య నాయకులు

ఈనెల 19వ తేదీన విజయవాడలో గిరిజన ఆదివాసి సమ్మేళన సభ నిర్వహించనున్నట్లు గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జున నాయక్ తెలిపారు. ఈమేరకు సోమవారం అనంతపురంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, ప్రజాసంఘాల జెఎసి ఛైర్మన్ రవిరాజ్, గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసనాయక్, జాతీయ సలహాదారులు డి.నారాయణస్వామి నాయక్, జిల్లా అధ్యక్షులు సాకే ఆనంద్, రాయలసీమ యువజన అధ్యక్షుడు డి.భాస్కర్‌నాయక్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డికె రామలింగం, జిపిఎస్ నాయకులు ప్రసాద్‌నాయక్, మురళీకృష్ణనాయక్, నాగరాజు, టి.మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా జెసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-తాడిపత్రి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

తాడిపత్రి జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం జెసి క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా క్రీడా ప్రాంగణమంతా యువకులతో నిండిపోయింది. ఇందులో భాగంగా ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి మొదట బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో మెలగాలని సూచించారు. గెలుపోటములు సర్వసాధారణమన్నారు. ఎవరు గెలిచినా నియోజకవర్గ వ్యక్తులేని.. అది మనందరి గెలుపుగా భావించాలని సూచించారు. పోటీలు అద్యంతం ఎమ్మెల్యే గ్రౌండ్ లోనే యువతను పలకరిస్తూ ఉత్సాహపరుస్తూ గడిపారు. ఈ కార్యక్రమంలో జెసి కుటుంబ సభ్యులు దివాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఉమా ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి భార్య పాల్గొన్నారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీసు: రిలయన్స్ డిజిటల్ పైన, 2వ ఫ్లోర్, సుభాష్‌రోడ్డు, క్లాక్‌టవర్ దగ్గర, అనంతపురం.-వలీసాబ్ రోడ్, అరబిక్ రెస్టారెంట్ ఎదురు, కదిరి. -లక్ష్మీబజార్, అనంతపురం మెయిన్‌రోడ్డు, ఎపిజిబి బ్యాంక్ దగ్గర, రాయదుర్గం. - ఫస్ట్‌ఫ్లోర్, వాల్మీకి సర్కిల్, కళ్యాణదుర్గం. -చలపతి ఎన్‌క్లేవ్, ఫస్ట్‌ఫ్లోర్, పరిగిల్ బస్టాప్ దగ్గర, హిందుపూర్. - ఫస్ట్‌ఫ్లోర్, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర,గుంతకల్. -డోర్ నెం.22-503, సబ్ జైల్ ఎదురు, యాదవ స్ట్రీట్ మెయిన్ రోడ్డు, ధర్మవరం. -డోర్.నెం.15/391, ఫస్ట్ ఫ్లోర్, అశోక్ పిల్లర్ దగ్గర, తాడిపత్రి.- D.no: 8/406, Near Honda showroom, Ananthapur Road, Gooty - 515401.- DoorNo10-99, APSRTC Main Road, Near:HDFC Bank, Ananthapuram District, Uravakonda, Pin : 515812 Ph: 9573999826

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 26-01-2025 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 5076.95 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #10-314, 2 nd Floor, Subhash Road, Near Clock Tower, Anantapuram, PIN -515001, నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసు లో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#10-314, 2nd Floor, Subhash Road, Near Clock Tower, Anantapuram , PIN - 515001,
AUTHORISED PERSON ZONAL MANAGER,
SIVAPRASAD-87124-44616

బహిరంగ ప్రకటన
కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము
శ్రీ కాశీవిశ్వేశ్వర & కోదండరామస్వామి దేవస్థానం, 1వ రోడ్డు అనంతపురం పట్టణము, అనంతపురం జిల్లా

పై దేవస్థానము నందు 2025 సంవత్సరము ఫిబ్రవరి నెల యందు జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల సందర్భముగా ఈ క్రింద తెలిపిన పనులకు గాను కొటేషన్లను ఆహ్వానించడమైనది.
(1).దేవస్థానము కాంపౌండ్ వాల్, రూములు మొదలగు వాటికి సున్నముపూతలు వేయుటకు సున్నము తదితర వాటిని సప్లయ్ చేయుటకు, (2).సున్నము పూతలు వేయుటకు కూలీలు, (3).పేయింటింగ్స్ విమాన గోపురములు, సాలాహారము తదతర వాటికి పెయింటింగ్స్ సప్లయ్ చేయుటకుగాను, (4).పెయింటింగ్స్ వేయుటకు కూలీలు, (5).దేవాలయం వద్ద చలువ పందిర్లు క్యూలైన్ ఏర్పాటు చేయుట, (6).విద్యుత్ అలంకరణ, (7).పూల డెకరేషన్ (8).దేవస్థానములో తాత్కాలిక మరమ్మత్తులు (9).దేవస్థానము నందు యల్ఇడి టి.వి.లు ఏర్పాటు & సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయుట తదితర పనులకు ఆసక్తిగలవారు తమ కొటేషన్లను ఈ ప్రకటన వెలువడిన 7 దినములలోపల పంపవలసినదిగా కోరడమైనది.

తేది: 06-01-2025
కార్యనిర్వహణాధికారి,
శ్రీ కాశీవిశ్వేశ్వర & కోదండరామాలయము,
1వ రోడ్డు అనంతపురం

కోటంక చెరువుకు నీరు ఇవ్వాలి

రైతుసంఘం ఆధ్వర్యంలో ఎస్ఇ కార్యాలయం ముట్టడి

ధర్నా చేస్తున్న రైతులు, రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

కూడేరు మండలం పొడిచెరువు చెరువు నుంచి గార్లదిన్నె మండలంలోని కొటంక చెరువుకు నీరు ఇవ్వాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం అనంతపురంలోని ఇరిగేషన్ ఎస్ఇ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ 2008లో రూ.కోటి నిధులతో ప్రభుత్వం కాలువను తీశారన్నారు. 2022-23లో జీవో 249ను విడుదల చేసి పొడిచెరువు నుంచి కోటంక చెరువుకు నీరు ఇచ్చేందుకు లోకలైజేషన్ సైతం చేశారన్నారు. అయితే పొడిచెరువు నుంచి వచ్చే కాలువను మొదటలో 200 మీటర్ల కాలువను చంద్రప్ప అనే వ్యక్తి అక్రమంగా పూడ్చివేశాడన్నారు. దీంతో కొటంక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. కోటంక చెరువుకు నీరిస్తే తాటిచెర్ల, మర్తాడుతోపాటు కోటంక ప్రాంతాల్లో ఉన్న వేల ఎకరాలు బత్తాయి తోటలు, బోర్లలో భూగర్భజలాలు పెరగడం, పశువులు, గొర్రెలకు నీరు లభిస్తుందన్నారు. కావున వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కోటంక చెరువుకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇందుకు ఎస్ఇ విశ్వనాథరెడ్డి స్పందిస్తూ గురువారం నాటికి నీరు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ధర్నాకు సిపిఎం నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమెల నాగరాజు, జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.రామిరెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్.రాయుడు, రైతులు నారాయణరెడ్డి, నాగార్జున, రవి, ప్రతాపరెడ్డి, రవితేజ, వెంకట్రామిరెడ్డి, పరమేష్, సుధాకర్, రామలింగారెడ్డి, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

రూ.50వేలు పంట నష్టపరిహారం అందించాలి

సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు-ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యల వెల్లువ

ప్రజాశక్తి-శింగనమల

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు

మండల వ్యాప్తంగా వేరుశనగ పంట సాగు చేసి నష్టపోయిన రైతులందరికీ రూ.50 వేల పరిహారం అందించి ఆదుకోవాలని సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు డిమాండ్ చేశారు. సోమవారం శింగనమలలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రీసర్వే చేసిన గ్రామాల్లో పాత పద్ధతిలోనే ఆన్‌లైన్‌లో 1బి, అడంగల్ వచ్చేలా చూడాలన్నారు. అలాగే హెచ్చెల్సీ చివరి ఆయకట్టు అయిన సలకంచెరువు వరకూ సాగునీరు ఇవ్వాలని, మండలంలోని చెరువులన్నిటినీ నీటితో నింపాలని, రాచేపల్లి వద్ద ఉన్న చెప్పుల తోళ్ల పరిశ్రమ పున:ప్రారంభించి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు, శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిదనవాడ ఎస్సీ కాలనీకి శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, ఇల్లు లేని దళితులకు స్థలం, ఇల్లు మంజూరు చేయాలని, రోడ్లకు ఇరువైపులా కంపచెట్లు తొలగించాలని, వింగనమల, తరిమెల ప్రభుత్వ పిహెచ్‌సిల్లో 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఉల్లికల్లు గ్రామానికి ముంపు నష్ట పరిహారం చెల్లించాలని, ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పనిదినాలు కల్పించి రోజుకు రూ.600 కూలి పడేలా చూడాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పుల్లయ్య, ఎర్రిస్వామి, రాము, రామ్మోహన్, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దారి సమస్య పరిష్కరించాలని వినతి

గార్లదిన్నె మండలం ట్రాక్టర్ నగర్ వద్ద రైతులు పొలాలకు వెళ్లే దారి రాస్తాను పరిష్కరించాలని సిపిఎం నాయకులు, రైతులు విన్నవించారు. ఈమేరకు సోమవారం శింగనమలలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : బుక్కరాయసముద్రం మండలంలోని కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం శింగనమలలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ బుక్కరాయసముద్రం మండల కేంద్రం చుట్టూ ఉన్న కాలనీల్లో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. అలాగే ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఎరుకుల కులస్తులకు పట్టాలు ఇవ్వాలని, ఇల్లులేని నిరుపేదలకు స్థలాలు, ఇల్లు ఇవ్వాలని, జగనన్న లేఅవుట్‌లో రోడ్లు, డ్రెయినేజీ, మంచినీరు, వీధిలైట్లు వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ పూసల కాలనీలో కల్వర్టులు ఎత్తుగా నిర్మించడం వల్ల వర్షాలు వస్తే మూడు అడుగుల నీరు చేరుతోందన్నారు. వీటికి కాలువలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్.కుళ్లాయప్ప, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.శివారెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, సిఐటియు నాయకులు నాగేంద్ర, మండల కమిటీ సభ్యులు పెద్ద పుల్లయ్య, చిన్న పుల్లయ్య, చంటి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి-పుట్లూరు

జెండాను ఎగురవేస్తున్న సిఐటియు నాయకులు

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని కడవకల్లు అంగన్వాడీ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీసం వేతనం అమలు చేయడంతోపాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారాచ్చలని, ఎవరైనా మరణిస్తే మట్టి ఖర్చులు ఇచ్చేలా జీవో ఇవ్వాలని, సంక్షేమ పథకాలకు వర్తింపజేయాలని, అన్నియాప్‌లను కలిపి ఒకయాప్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు జయలలిత, నాయకులు సూరి, టీచర్లు నవీన, లక్ష్మీదేవి, గాయత్రి, హెల్పర్లు రాజేశ్వరి, పద్మావతి, అశ్విని, పుష్పావతి పాల్గొన్నారు.

గుంతకల్లు : అంగన్వాడీ వర్కర్ల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని అంగన్వాడీ సెంటర్‌లో యూనియన్ అధ్యక్షుడు జగదీష్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి రేష్మ మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థ ఏర్పడి 34ఏళ్లు పూర్తయిందన్నారు. అయితే ఇప్పటికే కనీస వేతనం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు దేవప్రసాద్ మృతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జర్నలిస్టు దేవప్రసాద్ (పాతచిత్రం)

సీనియర్ జర్నలిస్టు జెమిని దేవప్రసాద్ అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. 1995లో సిటీ కేబుల్ పాత్రికేయునిగా వృత్తిలోకి వచ్చిన ప్రసాద్ 1996 నుంచి తేజ టివి, జెమినీ విలేకరిగా దాదాపు 20ఏళ్లపాటు పని చేశారు. ఆ సంస్థ మూతపడడంతో కొన్ని ఇతర ఛానళ్లలో పని చేశారు. 1983 లో తెలుగు విద్యార్థి విభాగంలో కీలకంగా పని చేసిన ప్రసాద్, ఆ తర్వాత తెలుగు యువతలో కీలక పదవి చేపట్టారు. టిడిపి అభివృద్ధి కోసం తన ఆస్తులను ఫణంగా పెట్టి విలువైన తన ఆస్తులను పోగొట్టుకున్నారు. అవివాహితుడైన ఆయనకు సమీప బంధువులు ఎవరూ లేకపోవడంతో మంగళవారం ఉదయం పాత్రికేయులే అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ప్రసాద్ మృతికి ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపటి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి షఫీవుల్లా, రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, మచ్చా రామలింగారెడ్డి, సీనియర్ పాత్రికేయులు తలారి రామాంజనేయులు, నవీన్‌రెడ్డి, పయ్యావుల ప్రవీణ్, రమేష్‌రెడ్డి, డేవిడ్, ఎపి గ్రంథాలయ పరిషత్ పూర్వ సభ్యులు, కవి గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, శ్రీశ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు ఇ.గోపాలకృష్ణ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

కాగా ప్రసాద్ మృతికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాదాపు 30 సంవత్సరాలుగా మీడియా ప్రతినిధిగా ఉంటూ అనేక సేవలు అందించిన ప్రసాద్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అంత్యక్రియలకు అవసరమైన సహాయ సహకారాలు కచ్చితంగా తమ వైపు నుంచి ఉంటాయని స్పష్టం చేశారు.

ఆదర్శ 'బొందలవాడ'కు కృషి

ప్రజాశక్తి-నార్పల

గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం

గ్రామసభలో మాట్లాడుతున్న ఆలం నరసానాయుడు

మండలంలోని ఆదర్శ బొందలవాడ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామని ఉప సర్పంచి ఆలం నరసానాయుడు అన్నారు. సోమవారం మండల పరిధిలోని బొందలవాడ గ్రామ సచివాలయ ఆవరణలో కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండలంటే ఇళ్లలోని చెత్తంతా సంపద తయారీ కేంద్రానికి తరలించాలని సూచించారు. బొందలవాడ గ్రామపంచాయతీని స్వచ్ఛ గ్రామ పంచాయతీగా చేయడానికి గ్రామాన్ని దత్తత తీసుకుంటానని తెలిపారు. ఇందుకోసం తన సొంత నిధులతో ప్రతిఇంటికీ రెండు చెత్తబుట్టలు సరఫరా చేస్తానన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో జరిగిన సోషల్ ఆడిట్‌పై నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్సీ కోఆర్డినేటర్ సౌజన్యకుమారి, ఇఒఆర్‌డి శైలజారాణి, మాధవీలత, వీఆర్వో దాదాపీర్, వార్డు మెంబర్లు నారాయణస్వామి, బాబు, అనిత, సాగునీటి సంఘం అధ్యక్షులు విజయ్‌భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బాలికలను సమానంగా చూడాలి

ప్రజాశక్తి-అనంతపురం

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

అమ్మాయిలను మగపిల్లలతో సమానంగా చూడాలని శ్రీచైతన్య పాఠశాలల ఎజిఎం సుబ్బారెడ్డి సూచించారు. స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని ఆదిమూర్తినగర్‌లో ఉన్న శ్రీచైతన్య స్కూల్ 9వశాఖలో 'బేటీ సమన్- రెస్పెక్ట్ ది గర్ల్స్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు కుటుంబంతోపాటు సమాజానికి గుండె లాంటి వారు అన్నారు. ఒక అమ్మగా, ఒక నాయకురాలిగా వారిని శక్తివంతంగా చేద్దామని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ శాంత మాట్లాడుతూ అమ్మాయిలు విత్తనం లాంటివారు అన్నారు. వారికి ప్రేమ, ధైర్యం అనే నీరు పోసి పెంచితే అందరికీ నీడను అందిచే శక్తివంతమైన వృక్షాలుగా పెరుగుతారన్నారు. సమాజంలో బాలికలను బాలురతో సమానంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సాయి రిషిత (ఎల్ఎల్‌బి), జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, డీన్ గంగాధర, ప్రైమరీ, ప్రీ-ప్రైమరీ ఇన్‌ఛార్జిలు దీప, బత్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు వాయిదా

అనంతపురం క్రైం : ఈనెల 8వ తేదీ జరగాల్సిన కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు వాయిదా వేసినట్లు ఎస్పీ పి.జగదీష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8న జరగాల్సిన పరీక్షలను 17, 9న జరగాల్సిన పరీక్షలను 18, 10వ తేదీల్లో జరగాల్సిన పరీక్షలను 20వతేదీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏమైనా సమస్యలపై అప్పీల్ చేసుకునేందుకు 17వ తేదీకి బదులుగా 21వ తేదీ అప్పీల్ చేసుకోవాలని తెలిపారు. ఈనెల 16న జరగాల్సిన పిఎంటి, పిఇటి పరీక్షలు యథాతథంగా జరుగుతాయన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు

నార్పల : మండల పరిధిలోని బి.పప్పూరు గురుకుల పాఠశాలలో పప్పూరు ప్రాథమిక వైద్యులు డాక్టర్ మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేంద్రనాథ్ కాలానుగుణంగా వచ్చే సీజనల్ వ్యాధులు, వాటి వల్ల కలిగే దుష్ఫలితాలు, నివారణ మార్గాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, ఎంపిహెచ్ఇఒ మల్లికార్జున, సూపర్‌వైజర్ శ్రీరాములు, ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

అనంతపురం రూరల్ : గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు రూడ్‌సెట్ ఆధ్వర్యంలో 30 రోజులపాటు బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులో ఉచిత శిక్షణ, వసతి ఇవ్వనున్నట్లు రూడ్‌సెట్ సంస్థ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ కాలంలో భోజన సదుపాయంతో కల్పించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు ఆకుతోటపల్లిలో ఉన్న రూడ్‌సెట్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

సబ్ డివిజన్ మార్పు చేస్తూ ఉత్తర్వులు

పుట్లూరు : పుట్లూరు సర్కిల్‌లోని పుట్లూరు, యల్లనూరు పోలీస్‌స్టేషన్‌ను తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోకి మార్పు చేస్తూ హోం శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత వైసిపి ప్రభుత్వానికి ముందు తాడిపత్రి సబ్ డివిజన్ నుంచి అనంతపురం రూరల్ పరిధిలోని రాప్తాడు సబ్ డివిజన్‌లోకి మార్పు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఏమైనా సమస్యలు ఉంటే డీఎస్పీ ఆఫీస్‌కు చాలా దూరం ఉండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారు. ఈనేపథ్యంలో తిరిగి తాడిపత్రి సబ్ డివిజన్‌లోకి మార్పు చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే సమస్యలు పరిష్కరించాలని వినతి

రైల్వే డిఎంఇతో గుత్తికోట సంరక్షణ సమితి నేతలు

గుత్తి : గుత్తి రైల్వే జంక్షన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని సోమవారం గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో సీనియర్ డిఎంఇ ప్రమోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు సి.విజయభాస్కర్ మాట్లాడుతూ రైల్వేస్టేషన్ సమీపంలోని గౌతమేశ్వర ఆలయ రహదారి కోసం అండర్ వే బ్రిడ్జి నిర్మించాలన్నారు. గుత్తి పట్టణంలోని ఎమ్మెస్ జూనియర్ కళాశాల, చెరువుకట్ట రైల్వే ట్రాక్ ఇరు వైపుల రక్షణ గోడ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవాధ్యక్షులు పి.వెంకటరామిరెడ్డి, గౌరవ సలహాదారు సూర్యనారాయణరెడ్డి, నాయకులు బాబాసాహెబ్, జ్ఞానేశ్వర్, ఎం.రమేష్, కరిడికొండ సుధాకర్‌నాయుడు, హెచ్ఎం.జిలాన్, గౌతమేశ్వర ఆలయ కమిటీ సభ్యులు కాళేశ్వరరావు, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంబిఎ, ఎంసిఎ ఫలితాలు విడుదల

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు పరిధిలో నిర్వహించిన ఎంబిఎ 3వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ, 4వ సెమిస్టర్ సప్లిమెంటరీ, ఎంసిఎ 3వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ, ఎంసిఎ 3వ సెమిస్టర్, 4వ సెమిస్టర్, 5వ సెమిస్టర్, సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను సోమవారం విడదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ వి.నాగప్రసాద్‌నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ ఎపి శివకుమార్, అడిషినల్ కంట్రోలర్లు జి.శంకర్ శేఖర్‌రాజు, ఎం.అంకారావు, ఎస్.శ్రీధర్ తెలిపారు. పరీక్ష ఫలితాల కోసం అనంతపురం జెఎన్‌టియు వెబ్‌సైట్ www.jntuaresults.inను సంప్రదించాలని కోరారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

గుత్తి : విద్యార్థులు ఇష్టపడి చదివితే పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారని సాంఘిక సంక్షేమ శాఖ సహాయ అధికారిణి బి.రాధిక సూచించారు. సోమవారం పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి చదివితే విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధిస్తారన్నారు. అనంతరం ఎస్‌డబ్ల్యూఓ బి.రాధిక సొంత డబ్బుతో కొనుగోలు చేసిన టెస్ట్ పుస్తకాలను (టెస్ట్ పేపర్స్) 80 మంది విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టు రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణారెడ్డి, హెచ్డబ్ల్యూఓలు ఆదినారాయణ, సంజీవరాయుడు, నాగరాజు, జగన్నాథ్, జ్ఞానమ్మ, ఈశ్వరమ్మ, జ్యోతి, ఉమాదేవి, బాషా పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

నేరాలు ఘోరాలు

వృద్ధురాలు దారుణహత్య


మృతిచెందిన సావిత్రి

అనంతపురం క్రైం : వృద్ధురాలు దారుణ హత్యకు గురైన ఘటన సోమవారం స్థానిక హరికిరణ్ డాబా సమీపంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు సావిత్రి (68) అంగన్వాడీ టీచర్‌గా పని చేస్తుండేది. భర్తకు ఆరోగ్యం బాగోలేదని వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని ఇంటి దగ్గర ఉంటోంది. భర్త మృతి చెందడంతో ఇంటి దగ్గర ఒంటరిగా ఉంటోంది. సోమవారం మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించి వృద్ధురాలిని గొంతు కోసి హత్య చేసి ఒంటిపై ఉన్న బంగారు నగలు దోచుకుని వెళ్లారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ద్వారా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా వృద్ధురాలిపై ఉన్న బంగారు నగలు కనిపించకుండా పోయాయి. అయితే ఇంట్లోని బంగారు నగలు ఉన్నట్లు తెలుస్తోంది.

హెచ్ఎంపి వైరస్‌పై అవగాహన

ప్రజాశక్తి-రాయదుర్గం

ఇటీవల ప్రచారంలో ఉన్న కొత్త వైరస్ హెచ్ఎంపి(హ్యూమన్ మెటా న్యూమో వైరస్)కి సంబం ధించి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని కానీ అప్రమత్తంగా ఉండి కోవిడ్ సమయంలో పాటిం చిన జాగ్రత్తలను పాటిస్తే ఈ వైరస్ నుంచి రక్షణ పొందవచ్చునని రాయదుర్గం ప్రాంత మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. 'స్వచ్ఛ రాయదుర్గం-స్వస్థ రాయదుర్గం' కార్యక్ర మంలో భాగంగా సోమవారం పట్టణంలోని 13వార్డు, 2వ సచివాలయం పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఎచ్ఎంపి వైరస్ కూడా కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుంచి మరొకరికి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా సంక్రమిస్తుందన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. హెచ్ఎంపి వైరస్ సోకిన వారికి సాధారణ జలుబు, దగ్గు, ముక్కుదిబ్బడ, ముక్కు కారడం, గొంతునొప్పి, శ్వాస సంబంధిత సమస్యలు ఉంటాయన్నారు. తీవ్రమైనప్పుడు న్యూమోనియా, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలకు దారి తీస్తుంద న్నారు. వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి 20 సెకన్ల పాటు సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, నోరు, ముక్కుకు చేతి రుమాలు అడ్డు పెట్టుకోవాలన్నారు. మాస్క్ ధరించాలన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండటం, చేతులతో తరచూ కళ్లు, ముక్కు, నోటిని తాకరాదని, బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మి వేయరాదని సూచించారు. లక్షణాలు గుర్తించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శాంతకుమారి, లక్ష్మీనరసమ్మ, క్రిష్ణమూర్తి, హెల్త్ సెక్రటరీలు విజయలక్ష్మి, సరళబాయి, నాగమణి, తులసి, సునీత, ఆశా కార్యకర్తలు మారెక్క, ఉమ, గౌరీ, పద్మ, ఈశ్వరి పాల్గొన్నారు.

వైరస్ నియంత్రణపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది, అధికారులు

తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

పుట్లూరు : మండల పరిధిలోని కడవకల్లు బిసి కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి మాట్లాడుతూ కడవకల్లు బిసి కాలనీలో తాగునీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక మండల నాయకులు జయపెద్దయ్య, కాలనీవాసులు పుల్లమ్మ, గంగమ్మ, సావిత్రి, పెద్దక్క, రత్నమ్మ, రాములమ్మ, సోమేశ్వరి, రేణుక, హరిత, సుమతి, రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల క్రాస్‌లో పరిశీలన

ప్రజాశక్తి-శింగనమల

ఎన్‌హెచ్ 544డి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా శింగనమల క్రాస్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేసే విషయమై ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి కలెక్టర్ వినోద్ కుమార్ శింగనమల క్రాస్‌ను పరిశీలించారు. ఎన్‌హెచ్ 544డి జాతీయ రహదారి పనులు ఎలా చేపడుతున్నారు.. సమస్య ఏమిటి తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. శింగనమల క్రాస్ వద్ద కేవలం ప్రజా రవాణా (ఓన్లీ ఫర్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్) కోసం అనే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ బస్టాప్ ఏర్పాటు విషయమై ఉన్న అవకాశాలను ఉన్నతాధికారులతో మాట్లాడుతామన్నారు. ఇక్కడి ప్రజల అవసరం మేరకు బస్టాప్ ఏర్పాటు చేసేలా చూడాలని ఎమ్మెల్యే కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీవో కేశవనాయుడు, పాల్గొన్నారు.

శింగనమల క్రాస్‌లో బస్‌స్టాండ్ కోసం పరిశీలన చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి క్యాలెండర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడిపత్రి

ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి సోమవారం పట్టణంలోని కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అనే నినాదానికి అక్షర రూపం ప్రజాశక్తి పత్రిక అన్నారు. అంతేగాకుండా నిజాన్ని నిర్భయంగా, నిష్పక్షపాతంగా ప్రజలకు వార్తల రూపంలో అందిస్తున్న పత్రికని ప్రశంసించారు. భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి విలేఖర్లు వెంకటరామిరెడ్డి, ఆదినారాయణ, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట : ప్రజాశక్తి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మండల పరిధిలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసులు ఆవిష్కరించారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ఈశ్వరయ్య ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామాంజనేయులు, ఎస్సీసెల్ నాయకులు జయరామిరెడ్డి, సెక్రటరీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పామిడి : ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి శివకార్తీక్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేందర్‌రెడ్డి, డాక్టర్ మహేష్, ప్రజాశక్తి విలేకరి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్ : ప్రజాశక్తి-2025 క్యాలెండర్‌ను సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో ప్రజాశక్తి ఉన్నతమైన విలువలతో వార్తలు ప్రచురిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రజల పక్షాన, ప్రజా సమస్యలపై నిరంతరం పని చేస్తూ అందరి మన్ననలు పొందుతుందన్నారు. అలాంటి దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మల్లనగుడి సర్పంచి రుద్రేశ్, నాయకులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్న ఏకైక పత్రిక ప్రజాశక్తి అని ఎమ్మెల్యే సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మతేజ అన్నారు. ఆయన సోమవారం పట్టణంలోని ప్రజావేదిక వద్ద ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజాశక్తి తనదైన ముద్ర వేసుకుందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాశక్తి సేవలు ప్రజలకు చాలా అవసరం అన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి పాత్రికేయులు అర్జున్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ శ్రీనివాసులు, టిడిపి నాయకులు వెంకటేశులు, బిటిపి ప్రాజెక్టు వైస్ ఛైర్మన్ సుభాన్, తెలుగు యువత నాయకులు పాలబండ్ల సురేంద్ర, చిత్తప్ప, మల్లికార్జున, కుందుర్పి టిడిపి మండల కన్వీనర్ ధనుంజయ, లాల్‌కృష్ణ, ఐటిడిపి కోఆర్డినేటర్ మరం అనిల్, నాయకులు సుధాకర్, రామ్మోహన్, హనుమంతప్ప, రామాంజనేయులు, గురుస్వామి, శ్రీనివాసులు, కార్తీక్ పాల్గొన్నారు.

తాడిపత్రిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

డి.హిరేహాల్‌లో ఆవిష్కరిస్తున్న ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి

బ్రహ్మసముద్రంలో ఆవిష్కరిస్తున్న ధర్మతేజ, టిడిపి నాయకులు

వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

అనంతపురం రూరల్ : విజయవాడలోని బిసి భవన్‌లో వాల్మీకి కార్పొరేషన్ కార్యాలయంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా అంకే ఈశ్వరయ్య సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విప్ కాలవ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన బండ్లపల్లి కుల్లాయప్ప

అంకె ఈశ్వరయ్య ప్రమాణస్వీకారం

కుల్లాయప్ప ప్రమాణస్వీకారం

నార్పల : ఎపి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్‌గా బండ్లపల్లి కుళ్లాయప్ప సోమవారం విజయవాడలోని స్థానిక బిసి సంక్షేమ భవనలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కుళ్లాయప్ప మాట్లాడుతూ వాల్మీకి, బోయల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.

పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

పామిడి : పిఆర్‌టియు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 సత్యనారాయణ, పిఆర్‌టియు మండల అధ్యక్షుడు సి.జనార్దన్, పంచాయతీ ఉపాధ్యాయ పత్రిక సంపాదకుడు ఎ.కేశవరెడ్డి, సీనియర్ నాయకులు యల్లప్ప, ఆనందరెడ్డి, రాజేష్, రామాంజనేయులు, చక్రపాణి శ్రీనివాసులు, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

జెవివి క్యాలెండర్ విడుదల

గుత్తి : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను సోమవారం పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా అధ్యక్షుడు పి. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణమే లక్ష్యంగా జెవివి పనిచేస్తుందన్నారు. మూఢనమ్మకాలను నమ్మరాదని, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవివి మండల అధ్యక్షులు ఎ.రామాంజనేయులు, నాయకులు దేశాయ్ నాగరాజు రంగనాథ్, సుధాకర్ బాబు, విజయభాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

9న సర్వసభ్య సమావేశం

పెద్దవడుగూరు : ఈనెల 9న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ నరసింహారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో జరిగే సమావేశంలో వ్యవసాయం, రెవెన్యూ, విద్యుత్, విద్య, వైద్య, ఆరోగ్యం, తదితర శాఖలకు సంబంధించిన ప్రగతిని చర్చించనున్నట్లు తెలిపారు.

ఓటరు జాబితా విడుదల

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం ఓటరు నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీవో) జి.వసంతబాబు, తహశీల్దార్ భాస్కర్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను విడుదల చేశారు. ఆర్డీవో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్ కార్యాలయాల్లో ఓటర్ల తుది జాబితా అందుబాటులో ఉంటుందని, ఎవరైనా వెళ్లి సరిచూసుకోవచ్చని తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,31,817 కాగా పురుష ఓటర్లు 1,14,834, మహిళా ఓటర్లు 1,16,976, థర్డ్ జెండర్ ఓట్లు 7 నమోదయ్యాయని తెలిపారు.

రాయదుర్గం : నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ విడుదల చేశారని, నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ సుజాత తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 296 పోలింగ్ కేంద్రాలు, 2,64,121 ఓటర్లు ఉన్నారు. వారిలో 1,30,549 మంది పురుష ఓటర్లు, 1,33,528 మంది మహిళా ఓటర్లు, 44 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.